క్లుప్తంగా

బీఎస్పీలో చేరికలు

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఆయా పరిశ్రమల్లో విధులు నిర్వహిస్తున్న వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మికులు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు సమక్షంలో మంగళవారం బీఎస్పీలో చేరారు. అనంతరం జిన్నారంలో బీఎస్పీ నాయకురాలు నీలం లత ఆధ్వర్యంలో నీలం మధును గెలిపించాలని కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఖాజీపల్లి గ్రామంలో నీలం మధు సతీమణి కవిత ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు.

పొరపాట్లకు తావివ్వొద్దు

జోగిపేట(అందోల్): రాబోయే ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా సజావుగా నిర్వహించేవిధంగా చూడాలని అందోల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో పాండు అన్నారు. మంగళవారం నెహ్రూ స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీవో, ఏపీవోలకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆంటోనీ, ఎంఈఓ క్రిష్ణ, డిప్యూటీ తహసీల్దార్ మధుకర్‌రెడ్డి, ఎంపీడీఓ సత్యనారాయణ, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

కాలుష్య జలాల ప్రవాహం

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని గడ్డపోతారం పారిశ్రామికవాడలోని ఓ పరిశ్రమ బయట వ్యర్థజలాల ప్రవాహం కలకలం రేపింది. పారిశ్రామికవాడలోని అపెక్స్ పరిశ్రమను ఆనుకొని ఉన్న కాలువలో గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి కాలుష్య జలాలను పారబోశారు. దీంతో ఈ ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లింది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు పీసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. కాలుష్య జలాలను పారబోసిన వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి

ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతా

బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి

నర్సాపూర్ రూరల్: మండలంలోని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా దిద్దుతానని నర్సాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సీతారాంపూర్, రుస్తుంపేట, రామచంద్రాపూర్, అవంచ, ఎల్లాపూర్, తుల్జారాంపేట, మాదాపూర్, గూడెంగడ్డ, కాగజ్ ముద్దుర్, నత్నయ్యపల్లి, కొండాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే మదన్ రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో జెడ్పీటీసీ బాబియ నాయక్, మాజీ ఆత్మ చైర్మన్ శివకుమార్, అన్ని గ్రామాల సర్పంచ్‌లు కరుణాకర్, ఉమ్లా, పద్మ, నర్సింలు, జితేందర్ రెడ్డి, పోచమ్మ, మండలాధ్యక్షుడు భోగ శేఖర్, సత్యం, సంతోశ్‌రెడ్డి, రఘువీర్, జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను ఆదరిస్తున్న ప్రజలు

నర్సాపూర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులతో పాటు తాజా మేనిఫెస్టోతో ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి చెప్పారు.

కేసీఆర్ పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి

హత్నూర(సంగారెడ్డి): కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి అన్నారు. హత్నూర మండలం సాదుల నగర్, చందాపూర్, మల్కాపూర్, తహర్ ఖాన్ పేట తదితర గ్రామాల్లో నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డికి మద్దతుగా ఇంటింటికి తిరిగి దేవేందర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్సింలు, జెడ్పీటీసీ ఆంజనేయులు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు రాజేందర్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

కుమ్మరుల అభివృద్ధికి కృషి

కౌడిపల్లి(నర్సాపూర్):మండలంలోని తునికి నల్లపోచమ్మ ఆలయం వద్ద నియోజకవర్గ స్థాయి కుమ్మర సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సునీతారెడ్డి హాజరై మాట్లాడుతూ.. కుమ్మరుల సమస్యలను పరిష్కరించి, వారి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సునీతారెడ్డికి కుమ్మరుల మద్దతు: శంకరయ్య

నర్సాపూర్ అభ్యర్థి సునీతారెడ్డికి కుమ్మర సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని కుమ్మర సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు శంకరయ్య తెలిపారు. కార్యక్రమంలో నర్సాపూర్ కౌన్సిలర్ నగేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు బాలేశ్, ప్రచార కార్యదర్శి గంగయ్య, గణేశ్, యాదగిరి, వివిధ మండలాల కుమ్మర సంఘం నాయకులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి గెలుపు కోసం కోడళ్లు కృత్తికా రెడ్డి, కీర్తిరెడ్డి మండలంలోని వరిగుంతం, కుడి చెరువు తండాలో ఎన్నికల ప్రచారం చేశారు.

అభివృద్ధి ఫలాలే గెలిపిస్తాయి

- సంక్షేమ పథకాలను చూసి ఓటెయ్యండి
- గిరిజన తండాలకు ప్రాధాన్యత కల్పించాం
- కాంగ్రెస్‌ను నమ్మే స్థితిలో ప్రజలు లేరు
- బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు



జహీరాబాద్ పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

జహీరాబాద్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలే తనను మరోసారి గెలిపిస్తాయని ఆ పార్టీ అభ్యర్థి మాణిక్‌రావు ధీమా వ్యక్తం చేశారు. జహీరాబాద్ పట్టణంలోని హౌసింగ్‌బోర్డు, డ్రైవర్స్ కాలనీల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. అన్నివర్గాల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, వారు అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ పథకాలను ఎందుకు అమలు చేయలేకపోయారని ప్రశ్నించారు. నాయకులు మోతిరాం, రమేష్‌బాబు, నర్సింహారెడ్డి, యాకూబ్, శ్రీకాంత్‌రెడ్డి, తులసీదాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను గెలిపించండి

జహీరాబాద్: బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి మాణిక్‌రావు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై.నరోత్తం అన్నారు. మొగుడంపల్లి, గౌసాబాద్, ఔరంగ్‌నగర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు అందజేస్తుండడంతో వారంతా సీఎం కేసీఆర్‌ను పెద్దకొడుకుగా భావిస్తున్నారని తెలిపారు. మూడోసారి బీఆర్‌ఎస్‌ను అధికారంలోకి తేవాలని కోరారు. ఐడీసీ చైర్మన్ తన్వీర్, నాయకులు విజయ్‌మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ, సంజీవరెడ్డి, శంకర్‌నాయక్, విజయ్‌కుమార్, చిరంజీవిప్రసాద్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే గిరిజనులకు ప్రాధాన్యం

బీఆర్‌ఎస్ పాలనలోనే గిరిజనులకు ప్రాధాన్యం లభించిందని, నియోజకవర్గంలోని గిరిజనులంతా బీఆర్‌ఎస్ వెంటే ఉన్నారని బీఎస్ఎన్ఎల్ సభ్యుడు, గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మొగుడంపల్లిలోని ఎల్లమ దేవాలయం వద్ద శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో గిరిజన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి అనేక మందికి సర్పంచ్‌లుగా అవకాశం కల్పించారన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు సంజీవరెడ్డి, కిషన్‌రావు పవార్, కేషు, తట్టు నారాయణ, మచ్చేందర్, గోపాల్, హీరూరాథోడ్ పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు

బీఆర్‌ఎస్ పథకాలు దేశానికి ఆదర్శం

- ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాం
- మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాం
- కాంగ్రెస్, బీజేపీలను విశ్వసించొద్దు
- బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి స్ఫూర్తివంతంగా నిలిచాయని బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఆయా కాలనీలలో మంగళవారం రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు, పేద, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నివసించే బొల్లారం మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పించడంతో పాటు ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సమస్యను పరిష్కరించినట్లు వివరించారు. అరచేతిలో వైకుంఠం చూపించే కాంగ్రెస్‌ను ప్రజలు విశ్వసించవద్దని కోరారు. అనంతరం కాంగ్రెస్ కౌన్సిలర్ పులగుర్ల సంతోషమహేందర్‌రెడ్డి తమ అనుచరులతో కలిసి మహిపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొలన్ రోజాబాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు హనుమంత్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిపాల్‌రెడ్డి సమక్షంలో చేరికలు

పటాన్‌చెరు: మండల పరిధిలోని పెద్దకంజర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మణ్‌యాదవ్, మహేష్‌యాదవ్, శంకర్ యాదవ్, సాయియాదవ్ తదితరులు బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అన్నివర్గాల ప్రజలకు న్యాయం

రామచంద్రాపురం (పటాన్‌చెరు): అన్నివర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ సమన్యాయం చేస్తున్నారని బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం బెల్ కాలనీలో బ్రాహ్మణ సంక్షేమ సంఘం, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ కృషి చేస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ భవనాన్ని నిర్మించామని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రామారావు దేశ్పాండే, బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాజేశ్వరశర్మ, నాయకులు రాఘవశర్మ, చంద్రబాబు మురళీకృష్ణ, వంశీ, ఫణి, అన్నాజీ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

పటాన్‌చెరు టౌన్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని ఆ పార్టీ జిల్లా నాయకుడు విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలో బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, వెంకట్‌రావు, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



బ్రాహ్మణ వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న మహిపాల్‌రెడ్డి



పటాన్‌చెరు డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఆర్ఎస్ జిల్లా నాయకుడు విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు



జిన్నారం: రోడ్‌షోలో పాల్గొన్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

నారాయణఖేడ్: పేదల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆ పార్టీ అభ్యర్థి డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మాజీ ఎంపీ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు సురేశ్‌షెట్కార్ తెలిపారు. నిజాంపేట్ మండల కేంద్రంతో పాటు ఖానాపూర్(బి), రాంధన్ తండా, తుక్యానాయక్ తండాలో ప్రచారం నిర్వహించారు. నాయకులు రమేష్ చౌహాన్, శంకర్ గౌడ్, భూమేష్, బలరాం, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు. కొత్తపల్లిలో పలువురు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు.

జిన్నారంలో..

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని లక్ష్మీపతిగూడెం, వావిలాల, గడ్డపోతారం, కిష్టాయిపల్లి, కొర్లకుంట, మాదారం గ్రామాలతో పాటు బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఆయా కాలనీల్లో మంగళవారం కాంగ్రెస్ అభ్యర్థి కాటా శ్రీనివాస్‌గౌడ్ ఆ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ రవీందర్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు వడ్డె కృష్ణ, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

విభిన్న సంస్కృతులకు నిలయం

పటాన్‌చెరు: మినీ ఇండియాగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గం నివసిస్తున్న అన్ని రాష్ట్రాల ప్రజలు తెలంగాణ బిడ్డలేనని, విభిన్న సంస్కృతులకు నిలయం పటాన్‌చెరు అని బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం, ఛట్‌పూజ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణ శివారులోని ఎల్లంకి కళాశాల సమీపంలో నిర్వహించిన సంగీత విభావరి కార్యక్రమానికి మహిపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉన్న ఊరిని విడిచిపెట్టి జీవనోపాధి కోసం నియోజకవర్గానికి తరలివచ్చిన ప్రతి ఉత్తర భారతీయుడిని కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నామని తెలిపారు. అనంతరం భోజ్‌పూరి నటుడు కేసరి లాల్‌యాదవ్, గాయకుడు అక్షరసింగ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సత్యనారాయణ, మనోజ్‌కుమార్, సీనియర్ నాయకులు అనిల్‌కుమార్, శంకర్‌యాదవ్, సపానదేవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్ కుమార్‌యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్, విక్రమ్‌రెడ్డి, ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ప్రతినిధులు సందీప్‌శా, జైకిషన్, రవి, సంజయ్‌సింగ్, వినోద్ పాల్గొన్నారు.



మహిపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న ఉత్తరాదిలు

అరగంటలోనే సమావేశం పూర్తి

ఖాళీగా దర్శనమిచ్చిన కుర్చీలు



సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు

వట్‌పల్లి(అందోల్): ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. సమావేశంలో గ్రామాల్లోని సమస్యలు, అభివృద్ధిపై చర్చించేందుకు అవకాశం లేకపోవడంతో అరగంట పాటు నిర్వహించి చేతులు దులుపుకున్నారు. ఎంపీపీ క్రిష్ణవేణి అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి 20 మంది సర్పంచులకు గాను అరుగురు, ఎంపీటీసీలు ఐదుగురు మాత్రమే హాజరైయ్యారు. అధికారులు కూడా ఆరుగురే హాజరుకావడంతో కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి. హాజరైన వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ప్రగతి నివేదికలు చదివి వినిపించే సమయంలో సభ్యుల నుంచి ప్రశ్నించేవారు లేకపోవడం, ఎన్నికల సమయం కావడంతో సభ 40నిమిషాల వ్యవధిలోనే ముగిసింది. కార్యక్రమంలో ఎంపీడీఓ జగదీశ్వర్, వైస్‌ఎంపీపీ నాగరాణి, సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు సురేఖ, ఎంపీటీసీ కవిత, ఇందిరాబాయి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం సాధ్యం

- జహీరాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం
- బీఆర్‌ఎస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి
- చక్కెర కర్మాగారాన్ని తెరిపిస్తాం
- కాంగ్రెస్ అభ్యర్థి ఎ.చంద్రశేఖర్



ఝరాసంగంలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు

ఝరాసంగం(జహీరాబాద్): కాంగ్రెస్‌తోనే ప్రజాసంక్షేమం సాధ్యమని ఆ పార్టీ అభ్యర్థి ఎ.చంద్రశేఖర్ అన్నారు. ఝరాసంగం మండల కేంద్రంలో మంగళవారం చంద్రశేఖర్ సతీమణి ప్రమీల, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హన్మంత్ రావు పాటిల్ తదితర నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నీళ్లు, నిధులు, నియామకాలు వస్తాయని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. మోసపూరిత వాగ్దానాలతో మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్న బీఆర్‌ఎస్‌కు ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తామని హామీనిచ్చారు. చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌శంకర్ పాటిల్, నాయకులు సంగన్నముదిరాజ్, అశ్రఫ్‌అలీ, వాహెద్‌అలీ, పెంటయ్య, అన్వర్, మున్నా, ఇస్మాయిల్, సంగమేశ్వర్, తుకారాం, ఫక్రోద్దీన్, ఇస్రావుల్, దత్తు, చంద్రప్ప, నర్సప్ప పాల్గొన్నారు.





మిర్జాపూర్(బి)లో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్

దీక్షితుల ఆశీస్సులు పొందిన చంద్రశేఖర్

కోహీర్(జహీరాబాద్): కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ కోహీర్ పట్టణంలోని ఓంకారేశ్వర ఆలయాన్ని మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పీఠాధిపతి, భగీరథి నాగభూషణ దీక్షితులు సుహృద్భావ సంస్థ వ్యవస్థాపకులు సద్గురు డాక్టర్ దక్షిణామూర్తి దీక్షితుల ఆశీస్సులను తీసుకున్నారు.

చక్కెర కర్మాగారాన్ని అడ్డుకునేందుకు కుట్ర

న్యాల్‌కల్(జహీరాబాద్): చక్కెర కర్మాగారాన్ని అడ్డుకునేందుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ అన్నారు. వస్తున్నా మీ కోసం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఖలీల్‌పూర్, రేజింతల్, మిర్జాపూర్(బి), మెటల్‌కుంట, బసంత్‌పూర్, కల్బెమల్, గణేష్‌పూర్, మామిడ్గి, శంశల్లాపూర్, వడ్డి, గుంజోటి, రాంతీర్థ్, హద్నూర్, రుక్మాపూర్ తదితర గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ జహీరాబాద్ సమీపంలోని చక్కెర కర్మాగారాన్ని నడవకుండా మంత్రి హరీశ్‌రావు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ చేస్తున్న అవినీతి అక్రమాలను ఓటుతో అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

FORMAT C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th september, 2018, of Hon'ble Supreme Court in WP (CIVIL) No. 536 of 2011 (Public interest Foundation & Drs. Vs. Union of India & Anr.)

Name and address of Candidate : Dr. A. Chandrasekhar S/o Late Balaiah

R/o H.No.4-2-178, Old LIGH Colony,Vikarabad Municipality & District.

Name of Political Party : Indian National Congress (INC)

Name of Election: **Legislative Assembly Elections (MLA)**

*Name of Constituency: **Zaheerabad (38)**

I, Dr. A. Chandrasekhar a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

S. No.	Pending Criminal Cases			Details about cases of conviction of criminal offences	
	Name of court	Case No. and status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)	Name of Court & Date(s) of Order(s)	Description of offence(s) & Punishment imposed.
1.	XIVth Addl. Chief Metropolitan Magistrate, Nampally	CC No.5515 of 2023 of P.S.Panjagutta **Pending**	U/s.387,506 I.P.C.	NIL	NIL
2.	CCS	Cr.No.65 of 2021 of P.S.Panjagutta (Case transferred to CCS, charge sheet not filed) **Pending**	405, 406, 420, 506 r/w.34 I.P.C	NIL	NIL